ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు నిఘాను ముమ్మరం చేయాలి

విశాలాంధ్ర - అరకులోయ : ఎస్-ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు నిఘాను ముమ్మరం చేయాలని వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్ ఆదేశించారు. ఆదివారం అరకులోయ నియోజకవర్గ పరిధిలో జైపూర్ జంక్షన్, అనంతగిరి మండలం దముకు కేంద్రాలలో ఆకస్మి కంగా పర్యటించిన వ్యయ పరిశీలకులు ఆయా ప్రాంతాలలో ఉన్న నిఘా బృందాలను కలిసి వారి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఘా బృందాలు పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని, నిఘాను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బహిరంగ ర్యాలీ, ఊరేగింపులు, టెంట్లు, ఫర్నీచర్, వేదికలు, బారికేడ్‌లు, పోస్టర్‌లు, హోర్డింగ్‌లు, ఆర్చ్‌లు, ఇల్యూమినేషన్‌లు, కటౌట్‌లు మొదలైన వాటితో సహా ప్రధాన ఎన్నికల ఖర్చుల వీడియో షాట్‌లను చిత్రీకరించాలని సూచించారు. అదే విధంగా అక్రమ మద్యం, లంచం వస్తువులు లేదా పెద్ద మొత్తంలో నగదు, ఆయుధాలు మరియు మందుగుండు సామాగ్రి ఆయా ప్రాంతంలో సంఘ విద్రోహుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. సి విజిల్ ద్వారా అందిన ప్రవర్తనా నియ మావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, సంఘ విద్రోహుల తరలింపు, మద్యం, ఆయుధాలు మరియు మందుగుండు సామాగ్రి మరియు ఓట ర్లకు లంచం ఇవ్వడం లాంటి ఫిర్యాదులకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరుకావాలని, వంద నిమిషాలలో ఫిర్యాదు పరిష్కరించాలని సూచించారు.

జనసేనలోకి చేరికలు జోరు..

విశాలాంధ్ర - పాలకొండ : జనసేన పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణ (ఎన్.కె జయకృష్ణ) ఆధ్వర్యంలో ప్రచారంలో గ్రామాలు నుంచి వైసీపీ విడిచిపెట్టి జనసేనలోకి చేరుతున్నారు. ఆదివారం వీరఘట్టం మండలంలో డెప్పి వలస గ్రామంలో ఎన్.కె.జయకృష్ణ సమక్షంలో వైసీపీ నాయకులు పిట్ట నారాయణ రావు, ఉపసర్పంచి ఎం.సూర్యానారాయణ, పిట్ట మునలి నాయుడు, మొగుడా రామారావు, మొగుడా ఎర్రయ్య, మొగుడ నారాయణరావు, మొగుడా చిన్నప్పన్న, అల్లు సూర్యానారాయణ, నాగల పైడి రాజు, కోడి బోయిన చిన్నారావు, కోడిబోయిన నీలకంఠరావు, కోడిబోయిన శంకరావులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జయకృష్ణ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అరకు పార్లమెంటేరియన్ అభ్యర్థిగా కొత్తపల్లి గీత కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని అన్నారు. పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు ఈకా ర్యక్రమంలో అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తి వీర గొట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ జనసేన పార్టీ నాయకులు మచ్చ పుండరీ బిజెపి వీర గొట్టం మండల పార్టీ అధ్యక్షులు సీతాలక్ష్మి జనసేన వెంకటరమణ మరి ముఖ్యులు నాయకులు ఉమ్మడి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లాలో భారీ వర్షం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామ రాజు జిల్లా లోని పలు మండలాల్లో ఆదివారం కుండా పూత వర్షం కురిసింది.దీంతో ఒక్కసారిగా స్థానికులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పుడమితల్లి చల్ల బడడంతో ఉపశమనం కలిగింది ,ఈ ఏడాది పొడవునా శని, ఆదివారాల్లో కురిసిన తొలకరి వానకు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ రెండు రోజుల వాన కురవడంతో ఒక్క సారిగా మన్యం వాతావరణం అంత చల్ల బడింది.

సిసిడిపి నిధులు అమలుకై సీపీఎం ఎంపీ అభ్యర్థి అప్పలనర్సయ్యను గెలిపించండి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

విశాలాంధ్ర - అరకులోయ రూరల్ : ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనర్స ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ పిలుపునిచ్చారు. ఆదివారం అరకులోయ మండలం చినలబుడు పంచాయితీ గొందివలస గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి పి అప్పలనర్స ను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జీవో నెంబర్ 3 చట్టబద్ధత, ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పనా, టీవీ టీజీలకు అంత్యోదయ కార్డులు, ఇల్లు, సిసిడిపి నిధులు మంజూరు కావాలంటే సిపిఎం పార్టీ అరకు పార్లమెంట్ అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమని ఆయన అన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అధికార వైసీపీ ప్రభుత్వం, ప్రతిపక్ష తెలుగుదేశం బిజెపి జనసేన తీర్మానం చేశారని ఆదివాసి ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు కనీసం మాట్లాడకపోవడం దారుణమని ఇలాంటివారిని మళ్లీ గెలిపిస్తే ఆదివాసి జాతిని ద్రోహం చేస్తారని అన్నారు. చట్ట సభలో ప్రశ్నించే గొంతు లేకపోవడంతో కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు ఉన్న చట్టాలు రద్దు చేస్తూ ఆదివాసులకు ద్రోహం చేస్తున్నారని అందుకే ప్రశ్నించే గొంతు సిపిఎం అభ్యర్థి పి అప్పలనరసను చట్టసభల్లో పంపించాలని ఆదివాసీ సమస్యలు వినిపించడానికి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ అనిల్ చిట్టిబాబు రవికుమాం పాల్గొన్నారు.

ఎంపీ అభ్యరి అప్పలనర్శయ్యని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం నుర్మతి పంచాయితీ పరిధిలో వాకపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యరి అప్పలనర్శయ్యని గెలిపించాలని విస్తృతంగా ప్రసారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు. సాగిన ధర్మన్న పడాల్ .గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర సర్బు నాయుడు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్శయ్యను అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే జీవో నెంబర్ 3 చట్టబద్ధత కోసం. గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వడానికి కృషి. అలాగే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుండా పార్లమెంటులో గిరిజనుల పక్షాన మాట్లాడడం కోసం . అలాగే ఈ గ్రామాల పరిధిలో పోడుభూములకు పట్టాలు .అంత్యోదయా కార్డులు. మంచినీరు. గృహాలు మంజూరు చేస్తామని ఎంపీ అభ్యర్థి తరపున హామీ ఇస్తున్నాము. కావున ఈ గ్రామాల ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం మరియు హస్తం గుర్తుపై ఓటు వేయాలని వారు కోరారు. ఇందుకు గ్రామస్తులు మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ అభ్యర్థి అప్పలనర్శయ్యను. గెలిపించు కుంటామని హామీ ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. కొర్ర.సర్బ్ నాయుడు. గ్రామస్తులు. కోర్ర రాజబాబు పాంగి వెంకట్రావు. పాంగి మోహన్ బాబు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికై సీపీఎంను గెలిపించండి...

పార్టీ అభ్యర్థి లోత రామారావు

విశాలాంధ్ర - మారేడుమిలి : తూర్పు ఏజన్సీలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారం కావాలంటే సిపిఎమ్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామరావు అన్నారు. తన నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈరోజు మారేడుమిల్లి మండల కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన సిపిఎం పార్టీ రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోత రామారావు నామినేషన్ కార్యక్రమానికి రావాలని ఆయన కోరారు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి జీవో నెంబర్ 3 చట్టబద్ధత సాధించడంలో ఏజెన్సీ చట్టాలు అమలు విషయంలోని నికరంగా నిలబడి పోరాడుతుంది సిపిఎం పార్టీ అని అన్నారు వైసిపి తెలుగుదేశం ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారన్నారు రోడ్లు మౌలిక వస్తువులు లేక ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని వీటి మీద ఇప్పటివరకు పాలించిన పాలకులు ఏజెన్సీ అభివృద్ధికి ఏమి పట్టించుకోలేదని వారు అన్నారు సిపిఎం పార్టీ అభ్యర్థిని లోతా రామారావు గెలిపించుకుంటే రంపచోడవరం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని గిరిజన చట్టాల్ని రక్షించే విధంగా చట్టసభల్లో గట్టిగా నిలబడతారని గిరిజన చట్టాల్ని అమలు చేయించే విషయంలోని అసెంబ్లీలోని పోరాడుతారని వారన్నారు లోతా రామారావు లాంటి వారిని చట్టసభలకు పంపిస్తే గట్టిగా పోరాడుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరిమల్ రెడ్డి. తెల్లం రామకృష్ణ ఎం నాగమణి లెనిన్ పాల్గొన్నారు.

శ్రమ ఫలించింది... బీ ఫారం వరించింది

తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డేశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : తెదేపా పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి శ్రమ ఎట్టకేలకు ఫలించింది. ఐదేళ్లపాటు పాడేరు శాసనసభ్యురాలిగా సేవలందించిన ఆమె గడచిన ఐదేళ్లుగా తెదేపా పాడేరు నియోజకవర్గం ఇన్చార్జిగా తెదేపా తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు, వైకాపా వైఫల్యాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలిచిన గిడ్డి ఈశ్వరి శ్రమను గుర్తించిన ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు ఆదివారం ఆమెకు బీఫారం అందించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక పాత్రికేయులతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ తాను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ తన శ్రమను గుర్తించిందన్నారు. అధిష్టానం తీసుకున్న ఈ మంచి నిర్ణయంతో పాడేరు నియోజకవర్గంలో తెదేపా విజయం తథ్యమని, తెదేపా శ్రేణులతోనే గాక అటు జనసేన ఇటు బిజెపి నాయకులు, కార్యకర్తలును సమన్వయం చేసుకుని విజయానికి ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తానని ప్రజాసేవలోనే తన జీవితం పునీతం చేసుకుంటానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర - గంగవరం : తెలుగుదేశం బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం జనసేన బిజెపి టిడిపి నాయ కులు కార్యకర్తలు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పాము అర్జున, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సారపు పోతురాజు దొర, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కొంచెం సిద్దు ఆధ్వర్యంలో మండలంలోని ఆముదాల బంధం, లక్కోండ, పంద్ర పొట్టి పాలెం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధి లక్ష్యం : బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత పాడేరులో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో వచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. పాడేరు పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆమె మోదకొండమ్మ ఆలయం కి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని నామినేషన్ పత్రాలను అమ్మవారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలువతో సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం ర్యాలీగా జనసేన కార్యాలయం వరకు చేరుకొని అక్కడ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు బిజెపి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పథకాన్ని కూడా అమలు చేయనివ్వలేదని ఆరోపించారు. నరేంద్ర మోదీ సంకల్పంతో గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా చిట్టచివరి లబ్ధిదారి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అందరూ కలిసి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు. వైసీపీ దుర్మార్గపు పాలనను అంతం అందించడమే లక్ష్యంగా కూటమి పని చేసి గెలవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కూటమి అభ్యర్థులకు అరకు పార్లమెంట్లు ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అరకు పార్లమెంట్ ఇన్చార్జి గంగులయ్య బిజెపి నాయకులు కూడా కృష్ణారావు, టిడిపి నాయకులు బొర్రా నాగరాజు, గోవింద మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు అసెంబ్లీ స్థానాలు, అరకు పార్లమెంటు సీటును వైసీపీ కైసవం చేసుకోవడం తథ్యం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలతోపాటు అరకు పార్లమెంట్ స్థానాన్ని వైఎస్ఆర్సీపీ అత్యధిక మెజారిటీతో కైసవం చేసుకోవడం తథ్యమని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తెలిపారు. ఆదివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా వైఎస్ఆర్సీపీ అధినేత, ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు మరలా వైఎస్ఆర్సీపీను అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు ఎప్పుడు ఓట్లువేసేరోజు వస్తుందని ఎదురు చూస్తున్నారని చెప్పారు. సచివాలయం వ్యవస్థ ఏర్పాటు, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, పెద్దఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, పార్వతీపురం మన్యంజిల్లా ఏర్పాటు, జిల్లాలో నాలుగు శాసనసభ నియోజక వర్గాలలో పెద్దఎత్తున చేసిన అభివృద్ధి, అన్నివర్గాలవారికి రాజకీయాలకు అతీతంగా అమలుచేసిన సంక్షేమపథకాలు అమలువల్ల రెండోసారి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిను సిఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కురుపాంలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి, సాలూరులో పి.రాజన్న దొర, పాలకొండలో విశ్వసరాయి కళావతి,పార్వతీపురంలో అలజింగి జోగారావులు గతంకంటే ఎక్కువ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమాను వ్యక్తం చేశారు. అరకు పార్లమెంటులో కూడా ఎంపి అభ్యర్థి డాక్టరు తనూజరాణి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని చెప్పారు.గిరిజన ప్రాంతాలలో వైఎస్ఆర్సీపీఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, గతంకంటే ఎంఎల్ఏ సీట్లు ఎక్కువ గెలుస్తామని తెలిపారు. మూడు పార్టీల కూటమిని సమ్మేస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. 14ఏళ్లలో టీడీపిచేసిన అభివృద్ధిగూర్చి, సంక్షేమ పథకాల అమలు గూర్చి అందరికీ తెలిసిందేనని, వారిని సమ్మేస్థితిలో జనాలులేరని తెలిపారు. ఎన్నిపార్టీలు కలిసి వచ్చిన వైఎస్ఆర్సీపీ పార్టీను ఓడించలేరని ఆయన చెప్పారు. ప్రతీ వర్గానికి, ప్రతీ ఒక్కరికీ మంచి చేసిన ఘనత వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని తెలిపారు ప్రస్తుతం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సిద్ధం సభలు చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు బస్సులు పరుగెడుతున్నాయని తెలిపారు. లంచాలకు తావులేకుండా రాజకీయాలకు అతీతంగా బటన్ నొక్కి నేరుగా డిబిటి ద్వారా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామాల్లో జరుగుతున్న వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారసభలకు, ఇంటింటి ప్రచారంకు పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏగోటివలసలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఏగోటివలసవలస గ్రామంలో ఆదివారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారంను పార్వతీపురం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావులు నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్ళి ప్రజలను కలిసి అందరికీ మేలు చేసిన వైఎస్ఆర్సీపీ అదినేత వైయస్ జగన్మోహన్రెడ్డికు మరో అవకాశం ఇవ్వాలని,అందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎంపీ,ఎమ్మెల్యేలుగా పోటీ చేయుచున్న తమను గెలిపించాలని అభ్యర్థించారు. తాను చేసిన అభివృద్ధిని చూసి రెండోసారి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ఘన స్వాగతం పలికి, మహిళలు హార తులు ఇచ్చి ఆశీర్వాదములను అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడిబాబ్జీ, పోల ఈశ్వర నారాయణ, కె రత్నాకర్, పోల సత్యనారాయణ, సర్పంచ్ కురిటి రాధాక్రిష్ణ, ఎంపీటీసి యాల్ల అరుణ కుమారి, ఉపసర్పంచ్ కోట కృష్ణ, సురేష్, రమేష్, కూర్మారావు,కురమాన శ్రీను, ఎస్ కిరణ్, రాధాక్రిష్ణ, బొంగు తిరుపతిరావు, రెడ్డి అప్పల నాయుడు, ముకుంద తదితరులతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈనెల 24న నామినేషను కార్యక్రమంకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బి-పారంలను తీసుకున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, గుమ్మడి సంధ్యారాణిలు ఆదివారం నాడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేతులమీదుగా పార్టీ బి- పారంలను తీసుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులచేత ప్రమాణం చేయించి బి-పారాలను అందజేసారు.ఎన్నికలకు సంబంధించి దిస్- దశను తెలియజేశారు. కష్టపడి పనిచేయాలని, అందరితో సమన్వయం చేసుకొని పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. మూడు పార్టీలతో సమన్వయం కీలకమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కె.అచ్చెం నాయుడు, పోలిట్ బ్యూరో సభ్యులు పాల్గొన్నారు. ఇదిఇలాఉండగా అరకు పార్లమెంట్ స్థానం నుండి ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థిగా బిజెపిపార్టీ తరపున కొత్తపల్లి గీత సోమవారంనాడు పార్వతీపురంలో నామినేషన్ ఉన్నందున జిల్లాల్లోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని అసెంబ్లీ నియోజకవర్గాల టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థులు పిలుపునిచ్చారు.

కురుపాం నియోజకవర్గంలో ఊపందుకున్న వలసలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : కురుపాం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి వలసల జాతర ఊపందుకుంది. నియో జకవర్గం లోని గుమ్మలక్ష్మీ పురం మండలం, కొండ వాడ పంచా యతీలో ఇద్దరు మాజీ సర్పంచులు పత్తిక శ్రీనివాస రావు, తాడంగి రాజు ఆధ్వర్యంలో టిడిపి నుండి వైసీపీలో 50 మంది ప్రజానీకం చేరిక. వైసీపీ పాలనలో జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను, కురుపాం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి చేస్తున్న అభివృద్ధిని మెచ్చి పలుపార్టీల నుండి ప్రజలు వైసీపీ లోకి చేరుతున్నారు. ఆదివారం టీడీపీ పార్టీ వీడి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఎంపీపీ దీనమయ్య, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, గుమ్మ లక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడా గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో వైసిపీలో చేరారు.

సివిల్స్ ర్యాంకర్ పృథ్వీరాజ్‌కు ఎస్ఎన్ఎం నగర్ కాలనీ అసోసియేషన్ అభినందనలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : పార్వతీపురం పాత బస్టాండ్ సమీపంలో ఉన్న సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీలో ఉంటున్న దొనక విజయ్ కుమార్, వెంకట రత్నం దంపతుల కుమారుడు పృథ్వీరాజ్ కుమార్ ఇటీవల ఐఎఎస్ కు ఎంపిక కాబడ్డారు. ఈ సందర్భంగా సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీ ఫ్యామిలీ అసోసియేషన్ (ఎస్ఎన్ఎం ఎస్ఎఫ్ఎ) ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాలనీలో గల షిర్డీసాయి ధ్యాన మందిరం వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాలనీ అసోసి యేషన్ పృథ్వీరాజ్ కుమార్ ను దుశ్శాలు కప్పి, పూల బొకే అందించి అభినందించి శుభాకాంక్షలు తెలిపింది. నేను ఐఎఎస్ సాధించడానికి నా కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహం, అంకుటిత దీక్ష, పట్టుదల, కృషి కారణమని పృథ్వీరాజ్ కుమార్ తెలిపారు. తన పిల్లల చదువు నిమిత్తం ఈ కాలనీలో స్థిర నివాసం ఏర్పరచు కున్నానని పదవ తరగతి వరకు తన కుమారుడుని పార్వతీపురంలోనే చదివించానని ఒక సాధారణ మధ్య తరగతికి చెందిన వ్యక్తిగా నా బిడ్డ సాధించిన విజయాన్ని ఎంతో ఆనందంగా ఆస్వాదిస్తున్నానని నా బిడ్డను అందరూ ఆశీర్వదించాలని దొనక విజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు గొర్లి శంకర్రావు, ఉపాధ్యక్షులు మజ్జి రాజా, కార్యదర్శి జగదీష్, సహాయ కార్యదర్శి కుమిలి రవికుమార్, కోశాధికారి కేశవరావు, సభ్యులు శ్రీనివాసరావు, పసుమర్తి బుజ్జి, సాలాపు అనంతరావు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈ నెల24న నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

వైసీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : ఈనెల 24న పార్వతీపురం ఆర్డీవో కార్యాలయంలో పార్వతీపురం శాసనసభ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నందున వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే అభ్యర్థి అలజింగి.జోగారావు కోరారు. భారీ ర్యాలీతోవెళ్లి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి ఉదయం నిర్దేశించిన సమయానికి దాఖలు చేస్తానని చెప్పారు. గత ఐదేళ్లుగా తాను చేసిన అభివృద్ధిని చూసి రెండోసారి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు కొత్తపల్లిగీత నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర - పార్వతీపురం : నేడు అరకు పార్లమెంటు ఎంపిఅభ్యర్థిగా ఉమ్మడి పార్టీలనుండి నామినేషన్ వేయనున్న కొత్తపల్లి గీత వేస్తారని,ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపి, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంఎల్ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతిపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ కార్య క్రమం వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ర్యాలీగా వెల్లి నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు

మున్సిపాలిటీలో ఊపందుకున్న వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలో వైసిపి ప్రచారం ఊపందు కుంటింది. వైసీపీ అభ్యర్థి, శాసనసభ్యులు అలజంగి.జోగారావు గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రెండవసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలో5,8వార్డుల్లో గడప గడపకు ఎన్నికల ప్రచార ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గడప గడపకు వెళ్లిన జోగన్నకు ఆశీర్వదిస్తూ మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తామంతా సిద్ధం అని వార్డు ప్రజలు అంతా ఎమ్మెల్యే గారితో తిరిగి వారి సంపూర్ణ మద్దతు తెలియచేసారు.ఈ కార్య క్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిందుపూరు గున్నేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్టేట్ డైరెక్టర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వందకుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బూర్జ గ్రామానికి చెందిన 100 కుటుంబాల వారు వైఎస్సార్సీపీ పార్టీలో ఆదివారంనాడు ఎమ్మెల్యే అభ్యర్థి అలజింగి జోగారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వాకాడ నాగేశ్వరావు, సర్పంచ్ గుజ్జల దాసు, ఎంపీటీసీ చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురి చేరిక

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మం డలం సుభద్ర గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు చేతుల మీదుగా కర్రి అచ్యుతరావు, బోను హరి కృష్ణ, గుంప క్రిష్ణ తదితర 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరితో పాటు గంగాడ గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ దివంగత నేత దత్తి శివరావు సతీమణి దత్తి లక్ష్మికి కూడా బాబు పాలూరు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు గంట్యేడ స్వామినాయుడు, పైల ప్రసాదరావు, మామిడి సత్యనారాయణ, పకీరు నాయుడు, జనార్థన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

అల్లూరి జిల్లా గ్రామీణ వైద్యుల కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ దారాలమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం అల్లూరి జిల్లా గ్రామీణ వైద్యుల కార్యవర్గ సమావేశం జరిగింది. బిహెచ్ఎంపిఎ రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతిరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో అనుభవ పూర్వక ప్రాథమిక వైద్య సేవలు అందించే ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి హెల్త్ ప్రోవెడర్స్ గా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఎ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలగంశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్, అల్లూరి జిల్లా అధ్యక్షులు బత్తుల జయ కుమార్, ఉపాధ్యక్షులు కశింకోట నాగేశ్వరరావు, సెక్రటరీ కంకిపాటి కొత్తన్న పడాల్, విశాఖ జిల్లా ఉపా ధ్యక్షులు అయినం పూడి నారాయణ మూర్తి రాజు(రవి), రాష్ట్ర సమాచార ప్రచార కార్యదర్శి బమ్మిడి సురేష్, తుని టౌన్ అధ్యక్షులు నరాలశేట్టి సత్యనారాయణ (సత్య), జిల్లా కమిటీ సభ్యులు అల్లు నూకరాజు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీలోకి 35 కుటుంబాలు.. పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికిన రాజన్న దొర

విశాలాంధ్ర - పాచిపెంట : సంక్షేమము, అభివృద్ధి చూసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకున్నామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పిడిక రాజన్న దొర గెలుపుకు కృషి చేస్తామని పాచిపెంట మండలం మోసూరు గ్రామంలో టీడీపి నుంచి వైయస్సార్ పార్టీలో చేరిన నక్కా లచ్చన్న, దాలయ్య, త్రినాధ, పోలయ్య, కొండ్రుకోటి, త్రినాధ, ఆదినారాయణ, అప్పల నాయుడు తదితర 35 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు అన్నారు. మండలంలో మోసూరు గ్రామంలో ఆదివారం వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలు నాయుడు అధ్యక్షతన, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండి పల్లి రాము ఆధ్వర్యంలో సాలూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రాజన్న దొర దొర సమక్షంలో సుమారు 120 పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాజన్న దొర మాట్లాడుతూ మీ గ్రామానికి వంతెన నిర్మాణం జరిపించామని మీ కష్టాలు చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మీ సమస్యను తెలియజేసి త్వరితగతిన నిర్మాణం జరిగే విధంగా తన వంతు కృషి చేశానని, ఈరోజు మీ కష్టాలన్నీ తీరాయని ఆయన ప్రజలకు గుర్తు చేశారు. మీరంతా కష్టపడి పని చేయాలని ప్రతిరోజు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రచారాం చేయాలని కోరారు. ఆయన తన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తో హుషారుగా గడిపారు. ఆయన మాటలతో మోసూరు గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నారు. ఆయనకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. మీరు చేసిన అభివృద్ధి మరవమని అన్ని విధాలుగా మీకు అండదండలుగా ఉంటామని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మిమ్మల్ని, ముఖ్యమంత్రి జగనన్న ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి గడపకు మేము వెళ్లి మంచి చేసిన ముఖ్యమంత్రి, మీ గురుంచి ప్రచారం చేస్తామన్నారు. వీరికి మోసూరు గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. సన్మానం చేసి ఆదరించారు. గతంలో కంటే ఈసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని గతంలో ఇక్కడ టీడీపీ, వైసీపీ లు పోటా పోటీ గా ఉండేవని ఇప్పుడు వైసీపీ కంచుకోటగా మోసూరు గ్రామం మారిందని తెలియజేశారు. వారి ఆదరణకు మాటలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరలా నన్ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి మార్గ దర్శకులు కావాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలు నాయుడు, జిల్లా వైసీపీ కార్యదర్శి చిన్నబాబు, ఎంపీటీసీ లక్ష్మి, మాజీ సర్పంచ్ కొల్లి కొత్తయ్య, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు హాజరయ్యారు.

ఎటపాక ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా పిడియాల మోహన్ రావు (విశాలాంధ్ర రిపోర్టర)
- ప్రధాన కార్యదర్శిగా ఏసుపాక రాంబాబు (సూర్య రిపోర్టర్)
- కోశాధికారిగా వసంతల రమేష్ జనస్పందన ఎన్నిక

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం లక్ష్మీపురం ముత్యాలమ్మ గుడి వద్ద ఆదివారం ఎటపాక ప్రెస్ క్లబ్ ఏర్పడిన ఆదివారం నాటికీ ఐదు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఎటపాక ప్రెస్ క్లబ్ ఆత్మీయ సామెళనం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక క్లబ్ నూతన కమిటీని సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కడియాల వెంకట్ గారు వ్యవహరించగా క్లబ్ అధ్యక్షులుగా పిడియాల మోహన్ రావు (విశాలాంధ్ర) ప్రధాన కార్యదర్శిగా ఏసుపాక రాంబాబు (సూర్య) కోశాధికారిగా వసంతల రమేష్(జనస్పందన) ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా తూము రాజేష్ గారు , సహాయ కార్యదర్శిగా కాకాని ప్రవీణ్ కుమార్,ప్రచార కార్యదర్శిలుగా తాలూరి రమేష్,గోలి శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, చల్ల శ్రీనివాస్‌లను ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఫణి కుమార్, బొడ్డు ఆనంద్ మోహన్ గారు,ముదిగొండ వెంకట్రావు, కొత్తపల్లి శ్రీనివాస్, ఎస్‌కె షారుక్ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎన్నిక నేపథ్యంలో సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు.ఐదు సంవత్సరాలగా ఎటపాక ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల మండల నాయకులు ,ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం...

కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు)

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం మండలం, బోలగొండ గ్రామ పంచాయితీ చెరువూరు గ్రామంలో ప్రమాద శాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పల్లాల సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు). ఈ సందర్భంగా ఢిల్లీ బాబు మాట్లాడుతూ ప్రమాదంలో సర్వం కోల్పోయిన సోమిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ ఆదివాసి సంఘనాయకులు సున్నం వెంకటరమణ, మాట్లాడుతూ నష్టపరిహారాన్ని అంచనా వేసి వెంటనే స్పందించి ఆదివాసి కొండ రెడ్డి తెగల కుటుంబాన్ని ఆదుకుని పక్కగృహ నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కారం సింహాచలం, బాపిరాజు,వెంకటరావు, ప్రతాప్ దొర, చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న శివప్రసాద్

విశాలాంధ్ర - చింతపల్లి : స్వతంత్ర అభ్యర్థిగా నేడు నామినేషన్ వేయనున్నట్లు చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీ చెరపల్లి గ్రామానికి చెందిన డొంకాడ శివప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణ కోసం యువత రాజకీయ రంగ ప్రవేశం చేయవలసిన అవసరం ఉందన్నారు. గడచిన 75 ఏళ్ల స్వాతంత్ర చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ప్రజాప్రతినిధులు, అధికారులు మారినప్పటికీ మన్యప్రాంత అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. నిన్న మొన్నటి వరకు పరిపాలన సాగించిన ప్రధాన రాజకీయ తమ పబ్బం గడుపుకునేందుకు తప్ప మన్య ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి ఏమీ లేదన్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మన్య ప్రాంతానికి మంచి చేయాలనే సత్సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మన్యప్రాంత అభివృద్ధి తోపాటు, గిరిజన చట్టాలు, హక్కుల రక్షణ బాధ్యతను తీసుకోవాలని సంకల్పించానన్నారు. ఈ నేపథ్యంలో నేడు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయదలిచానని, ఈ నామినేషన్ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఐదు మండలాల ప్రజలు తనకు సహకరించి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, తన విజయానికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

దారకొండలో మోస్తరు వర్షం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండలో ఆదివారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నంచి ఎండ కాసి నప్పటికీ మధ్యా హ్నం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని చిన్నపాటి చినుకులతో ప్రారంభమైన మోస్తరు వర్షంగా మారింది. ఈ వర్షం కారణంగా ఆదివారం సంతకు వచ్చిన వారు పలు ఇబ్బందులు పడ్డారు. అయితే వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం కాస్త ఉపశమనం ఇచ్చింది. వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఘనంగా బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - బెలగాం : ఈరోజు టీటీడీ ఎక్కడైతే ఆలయాలు నిర్మించిందో అక్కడ మన మన్యం జిల్లాలో 12 బాల వికాస్ కేంద్రాలు గత 4 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్నాయి. ఆ వార్షికోత్సవాలను పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలలో ఆది వారం నిర్వ హించారు. 12 కేంద్రాలనుండి 160 మంది పిల్లలు పాల్గొన్నారు. ఈరోజు ఉన్న పిల్ల లకు చదువుతో పాటుగా ఆట, పాట, సంస్కారం, కళలు బడి అనే దృక్పథంతో నడుస్తున్నాయి. ఈ విధంగా సంవత్సరం పొడుగునా పిల్లలకు శిక్షణ ఇచ్చి ,సంవత్సరానికి ఒకసారి వార్షి కోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ కొల్లూరు జగన్నాథరావు, జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ గుల్లిపిల్లి చిన తిరుపతిరావు, జిల్లా ధర్మ ప్రచారకులు సింగిడి నరసింగరావు, ఖండ ధర్మప్రచారక్ డి. సురేష్ పాల్గొన్నారు.

హుకుంపేటలో భారీ వర్షం

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రంలో దూకాణాలపై పడిన భారీ వృక్షం మండల కేంద్రంలో భారీ వర్షం ఈదురు గాలుల బీభత్సవం హుకుం పేట, మండల కేంద్రంలో ఈదురుగా లులతో కూడిన భారీ వర్షం బీభత్స వం సృష్టించాయి. ఆదివారం 12గం టల వరకు ఎండ మండిపోగా ఎటు వంటి మబ్బులు లేకుండానే భారీ వర్షం ఒక సారిగా కురిసింది. వర్షంలో పాటు బలమైన ఈదురు గాలులు రావటంతో మండల కేంద్రంలో భారీ వృక్షం విద్యుత్తు వైర్లపైనా మూడు షాపులపై పడింది. విద్యుత్తు స్తంభం రెండు ముక్కలు కావటంతో వృక్షం పడటంతో షాపులు పూర్తి స్థాయిలో కూలిపోయాయి ఆషాపుల్లో ఎవరు లేకపోవటం ప్రాణహాని తప్పిందని పలువురు పేర్కొన్నారు.

పలు గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ అభ్యర్థి

విశాలాంధ్ర - సీలేరు : కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ అభ్యర్థి శతకం బుల్లిబాబు ఆదివారం జీకేవీధి మండలం దారకొండ, గుమ్మిరేవుల, దుప్పులవాడ, సీలేరు గ్రామాల్లో పర్యటించారు. అదే విధంగా సిపిఐ, సిపిఎం కార్యకర్తలను కలుసుకొని మాట్లాడారు. ఈ నెల 25న పాడేరులో తాను నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్నపడాల్, కృష్ణపడాల్‌తో పాటు దుప్పులవాడ మాజీ సర్పంచ్ అల్లంగి రాజు, మండల నాయకుడు మల్లు దొర, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, మండల కౌన్సిల్ ఆళ్ల గోవిందా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలకు 302 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం చింతూరు డివిజన్ ల లోని గురుకుల పాఠశాల లో ఆదివారం నిర్వహించిన ఐదో తరగతి 6నుండి 9వ తరగతులు లో బ్యాక్ లాగ్ ఖాళీ ల ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ పరీక్షలకు మొత్తం 1315మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 1013మంది పరీక్షలు రాశారని పరీక్షలు కన్వీనర్ అహ్మద్ అలీషా మీడియా కు తెలిపారు. కూనవరం రంపచోడవరం అడ్డతీగల రాజ ఒమ్మంగి మండలాల్లో ఐదు గురుకుల పాఠశాల ల్లో ఈ పరీక్షలు నిర్వహించారు.

వ్యాధిని గుర్తించండి.. మెరుగైన వైద్యం అందించండి

ప్రభుత్వం స్పందించి వైద్యం అందించాలని తల్లి రాములమ్మ అభ్యర్థన

విశాలాంధ్ర - చింతపల్లి : వ్యాధిని గుర్తించలేని వైద్యులు, వైద్య సిబ్బంది కారణంగా అంతర్ల గ్రామానికి చెందిన గ్రామ వాలంటరీ కవడం సోమలింగం గడచిన నెల రోజులుగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నాడు. నెల రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన కుమారుడు సోమలింగం ను తిప్పని ఆసుపత్రి లేదని తల్లి కవడం రాములమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఆదివారం ఆమె మాట్లాడుతూ గడచిన నెల రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన కుమారున్ని స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్యకర్త సహాయంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో ప్రధమ చికిత్స చేయించడం జరిగిందని, చింతపల్లి వైద్యాధికారుల సూచనల మేరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్యం చేయించగా మరింత మెరుగైన వైద్యం అవసరమని విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రికి తరలించారన్నారు. కేజీహెచ్ లో వైద్య సేవలు నిర్వహించిన వైద్యులు, వైద్య సిబ్బంది ప్రతిరోజు వైద్య పరీక్షలు నిర్వహించినప్పటికీ రోగి యొక్క వ్యాధి లక్షణాలు గుర్తించలేక అక్కడి నుంచి మానసిక (మెంటల్) రుగ్మత కలిగి ఉన్నట్లు భావించి అక్కడికి తరలి వెళ్లాలని సూచించారని, తన కుమారుడిని ఆ ఆసుపత్రిలో చేర్చుకోలేదని దీంతో గత్యంతరం లేని తాను కుమారుడితో విశాఖలో నడి రోడ్డుపై దిక్కుతోచని స్థితిలో ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం, అధికారులు స్పందించి తన కుమారుడికి వ్యాధి నిర్ధారణ చేసి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె అభ్యర్థించారు

ఘనంగా సుదర్శన హోమాలు

విశాలాంధ్ర - గరుగుబిల్లి : మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆది వారం సుదర్శన హెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో రుత్వికులు సత్తె నరసిం హాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధముగా తూర్పుగోదావరి జిల్లా అమలాపు రం, జియ్యమ్మవలస , తగరపు వలస, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమము కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

చదవడం మాకిష్టం..గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు ఆధ్వర్యంలో కార్యక్రమం

విశాలాంధ్ర - గరుగుబిల్లి : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించా రు. పద్యంలు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు మాట్లాడుతూ గ్రంథాల యాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయో గపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయ ములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలుకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమం లోవిద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావుతెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు రౌతు శ్రీనువాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొమ్మంగి కొండ రహదారిలో ఆటో బోల్తా ప్రయాణికుడు మృతి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని కొమ్మంగి, బలపం పంచాయతీలలో ఆదివారం చోటు చేసుకున్న రహదారి ప్రమాదాలలో కొమ్మంగి ఘట నలో ఒకరు మృతి చెందగా, బలపం పంచాయతీ ఘటనలో ఇరువురు తీవ్రంగా గాయ పడ్డారు. కొమ్మంగి నుండి చింతపల్లి వస్తున్న ఆటో బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి బోల్తా పడింది ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన పనసల రామారావు (58)ను హుటా హుటిన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించాడు. అదే క్రమంలో బలపం నుండి చేపల లోడుతో వస్తున్న బొల్లారం వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని నిమ్మ పాడు గ్రామ సమీపంలో బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న బలపం పంచాయతీ పరిధిలోని లవడంపల్లి గ్రామానికి చెందిన కోరాబు చిట్టిబాబు 45, కోరాబు చిన్న రావు లు గాయపడ్డారు. వీరిలో కోరాబు చిట్టిబాబు తలకు తీవ్ర గాయం కావడంతో క్షతగాత్రులను అదే బొలోరా వాహనంలో హుటాహుటిన లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. క్షతగాత్రులకు లోతుగడ్డ వైద్యులు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్య సేవలను నిమిత్తం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గిడ్డి ఈశ్వరికి బీ ఫారం అందించడం ఆనందదాయకం

తెదేపా సీనియర్ నాయకుడు మంగు

విశాలాంధ్ర - చింతపల్లి : పాడేరు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరికి ఆ పార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయడంతో పాటు, ఆమెకు బీ ఫారం అందించడం ఆనందదాయకమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు గొల్లోరి మంగు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో తెదేపా బలోపేతానికై అహర్నిశలు శ్రమించిన పార్టీ శ్రేణుల శ్రమ ఫలించి గిడ్డి ఈశ్వరి అభ్యర్థిత్వం ఖరారు అయిందన్నారు. నిన్న మొన్నటి వరకు పార్టీలో కొత్తగా చేరిన వ్యక్తికి టిక్కెట్టు ఖరారు చేశారని ఆవేదనకు గురైన పార్టీ శ్రేణుల మొర ఆలకించిన అధినేత చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించుకుని ఆ వ్యక్తి అయితే పాడేరులో తెదేపా విజయం సాధించలేదని గ్రహించి ఎట్టకేలకు విజయావకాశాలు ఉన్న మాజీ శాసన సభ్యురాలు, ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరికి బి ఫారం అందించడం హర్షనీయమన్నారు. ఆమె విజయానికై తెదేపా శ్రేణులతో పాటు జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి కూటమి అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిడ్డి ఈశ్వరి పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషితో ఆమెకు విజయాన్ని సొంతం చేసి చంద్రబాబు నాయుడుకు పాడేరు నియోజకవర్గ తెదేపా విజయాన్ని బహుమతిగా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మండలంలో దశాబ్దాలుగా టీడీపీ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషించిన టీడీపీ కార్యకర్తలు టీడీపీ వార్డు సభ్యుడు యూత్ లీడర్ నల్లమిల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏం ఎల్ సి అనంత బాబు సమక్షంలో అడ్డతీగల మండలం ఎల్లవరంలోని అనంత బాబు నివాసం లో 70 మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు, పేదలకు అందిస్తున్న నవరత్నాలు వంటి పథకాల తో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుందన్నారు. ఈ కార్యక్రమనికి దూడ బ్రహ్మజీ , చిన్నిబాబు,కురసం సంతోష్, గొర్లె యువ లక్ష్మణ్ హాజరయ్యారు.

శ్రీవేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని సువర్ణముఖి నదీతీరాన వేంచేసియున్న రుక్మిణీ సత్యభామసమేత శ్రీవేణుగోపాల స్వామి మరియు శ్రీలక్ష్మీ నరసింహా స్వామి ఆలయాల్లో ఏకాదశా వార్షికోత్సవ మహెూత్స వాలు ఆదివారం సాయంత్రం ప్రారంభ మైనట్లు ఆలయ అర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కృష్ణా మాచార్యులు, మురారీలు చెప్పారు. ఈనెల 24 వరకు ఈఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. సోమవారం నిత్యారాధన, తీర్థ ప్రసాద గోష్ఠి, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజపతాక ప్రతిష్ఠ, నిత్యహెూమాలు,తిరువీధి ఉంటాయని చెప్పారు. మంగళవారం శ్రీసుదర్శ నారసింహ యుగంతో పాటు సాయంత్రం శ్రీవేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం ఉంటుందని తెలిపారు. బుధవారం ముగింపు రోజున నిత్యారాధన, నిత్య హెూమాలు, చూర్ణోత్సవం, వసంతో త్సవం, సువర్ణముఖినదిలో చక్ర స్నానోత్సవం, తీర్థప్రసాద గోష్ఠి, ద్వాద శారాధనలు, పూర్ణాహుతి, ధ్వజపతాక విసర్జన పుష్పాంజలి, పవళింపుసేవ, తీర్థప్రసాదగోష్ఠి, ఉత్సవం పరిసమాప్తి, రుత్విక్ సన్మానం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తునపాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. స్వామివారి కళ్యాణం కోసం, పూజలుకోసం భక్తులు 9705566717 సెల్ ఫోన్లో సంప్రదించాలని కోరారు.

లోతా రామారావుకు అల్లూరి సంఘం మద్దతు

విశాలాంధ్ర - అడ్డతీగల : రంపచోడవరం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థిగా పోటీచేస్తున్న లోతా రామారావుకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు మద్దతు తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ వినాయక తాపీ పనివారల సంక్షేమ సంఘం భవనంలో రంపచోడవరం డివిజన్ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు చోడిశెట్టి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో పడాల వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత అల్లూరి దాడి చేసిన వాస్తవ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పడాల వీరభద్రరావు, లోతా రామారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఏ.వి.నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ లోతా రామారావు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రంపచోడవరం డివిజన్ శాఖ ఉపాధ్యక్షులుగా ఉన్నారని, అందువల్ల సంఘం ఆయనకు మద్దతు తెలిపిందన్నారు. 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ తర్వాత నాలుగైదు సార్లు జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన నీతి నిజాయితీ కలిగిన వారిని, మేధావులను రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నుకోవడం జరిగిందని, ఇప్పుడు రంపచోడవరం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో లోతా రామారావు ఉత్తమ అభ్యర్థి అని, ఆయన గిరిజన, దళిత, పేద, బడుగు వర్గాల కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తున్నారని, అటువంటి వ్యక్తిని గెలిపించడం ద్వారా రాజకీయాల్లో మార్పు తీసుకొస్తూ నూతన ఒరవడి సృష్టించాలన్నారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం తదితర కార్యకర్తలు లోతా రామారావు గెలిపే ధ్యేయంగా సైనికుల్లా పనిచేయాలని పడాల వీరభద్రరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలియజేసినందుకు పడాల వీరభద్రరావుకు లోతా రామారావు కృతజ్ఞతలు తెలియచేస్తూ సోమవారం తను నామినేషన్ దాఖలు చేస్తు న్నానని, తమరు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని పడాల వీరభద్ర రావును ఆహ్వానించారు. జాతీయ అల్లూరి సీతా రామరాజు యువజన సంఘం కార్యదర్శి రామన శ్రీనివాస్ (స్టార్ శ్రీను) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దంగేటి సత్తిబాబు, టేకుమూడి ఈశ్వరరావు, సింహాచలం, టి. రాజా, మేడిశెట్టి వెంకటరమణ, చెక్క రమణి, పి. వరహాలు, గోపాలకృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.